డిజిటల్ కార్డుల సర్వేలో సమగ్రతకు ప్రాధాన్యం

-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

కంది, అక్టోబరు 3, ప్రభాతవార్త: డిజిటల్ కార్డుల జారీ చేసేందుకు సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది మండలంలోని తోపుగొండ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అధికారులు ఎంపిక చేశారు. గురువారం గ్రామంలో డిజిటల్‌కార్డు జారికి అధికారులు సర్వే నిర్వహించారు. గ్రామంలో కొనసాగుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి తప్పిదాలు లేకుండా సేకరణ చేయాలన్నారు. ఇంటి నంబరు, చిరునామా, కుటుంబ యజమాని పేరు, సభ్యుల వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డిజిటల్ కార్డు సర్వే గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించడం, ప్రజలు వివరాలను సక్రమంగా అందచేసేందుకు ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. డిజిటల్ కార్డుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర సేవలు అందించే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమం లో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి,అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

మంత్రాలు చేస్తుందన్న నెపంతో మహిళపై దాడి..

ప్రగతి ధర్మారంలో ఘటన

రామాయంపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త : మంత్రాలు చేస్తుందన్న నెపంతో ఒక మహిళపై దాడి చేసిన సంఘటన రామాయంపేట మండల పరిధిలో చోటు చేసుకుంది. రామాయంపేట పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధిలోని ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన ఒక మహిళ మంత్రాలు చేస్తుందని కొందరు వ్యక్తులు దాడి చేశారు. బుధవారం అమావాస్య సందర్భంగా ఆమె భర్త ఇతరుల ఇంటి ముందు నిమ్మకాయలు, పసుపు, కుంకుమ వేశారని గ్రామస్థులు ఆరోపించారు. దీంతో గ్రామానికి చెందిన కొంతమంది ఆ మహిళ ఇంటికి వెళ్లి బలవంతంగా బయటకు లాక్కొచ్చి పదిమంది స్నేహితులు, కట్టెలు పైపులతో విచక్షణా రహితంగా దాడిచేశారు. దాడిలో అడ్డు వచ్చిన ఆమె(బాధితురాలు) కుమారుడికి సైతం గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయాలపాలైన ఆమెను, కుమారుడు, భర్తను చికిత్స నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన పదిమందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తోపుగొండ గ్రామంలో డిజిటల్ కార్డులై సర్వే నిర్వహిస్తున్న అధికారులు

డిజిటల్ కార్డు జారీకి పైలెట్ గ్రామంగా తోపుగొండ

కంది, అక్టోబరు 3, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఫ్యామిలీ డిజిటల్ కార్బు జారీ చేయాలన్న ఆలోచనలో ఉన్న దృష్ట్యా సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది మండలంలోని తోపుగొండ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా అధికారులు ఎంపిక చేశారు. అక్టోబరు 3వ తారీఖు నుంచి 7వ తేదీ వరకు గ్రామంలో సర్వే నిర్వహించి కుటుంబ వివరాలను తశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయితీ అధికారుల నేతృత్వంలో 3 బృంధాలుగా ఏర్పడి సర్వే వివరాలను నమోదు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. గ్రామంలో కొనసాగుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందచేశారనని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, విఏఎలు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతులు బాధ్యతలు పెంచుతాయి

సిపి అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

పదోన్నతి పొందిన ఏఆర్ఎస్ఐలతో సిపి అనురాధ

పదోన్నతులు జీవనశైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయని సీపీ డా॥అనురాధ అన్నారు. పోలీసు కమిషనరేట్ సిఏఆర్‌హెడ్ క్వార్టర్ లో విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన సందర్భంగా సీపీ కార్యాలయంలో సీపీ సీపీ డా॥అనురాధ మార్యదపూర్వకంగా కలిశారు. సీపీ చేతుల మీదుగా అధికారుల భుజాలపై ఏఆర్ఎస్ఐ చిన్నహమైన ఒక నక్షత్రాలను అలంకరించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పదోన్నతలు నూతన బాధ్యతలు పెంచుతాయన్నారు. పదోన్నతి ద్వారా వచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తేవాలన్నారు.

సివిల్ సప్లై గోదాం తనిఖీ..

గోదాంలో స్టాకు వివరాలను పరిశీలిస్తున్న జిల్లా పౌర సరఫరాల శాఖ డిఎం హరికృష్ణ

పెద్దశంకరంపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాంను గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ డీఎం హరికృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలోని స్టాకు వివరాలు, రేషన్ షాపులను బియ్యం సరఫరాను ఆయన పరిశీలించారు. గోదాం నిర్వహణ తీరు పట్ల ఆయన అంసతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట గోదాం ఇన్‌ఛార్జి దత్తారెడ్డి ఉన్నారు.

నేడు సిఎం కప్ టార్చ్ ర్యాలీ

-యువజన, క్రీడల జిల్లా అధికారి దామోదర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబరు 3 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వారు ప్రతి సంవత్సరం క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సీఎం కప్ పేరుతో గ్రామ,మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడలను నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా క్రీడాకారులకు దీనిపైన అవగాహన కల్పించడం కోసం సీఎం కప్ టార్చ్ ర్యాలీ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఈ నేల 4వ తేదీన (నేడు) సాయంత్రం 4.00 గంటలకు మెదక్ పట్టణంలోని మంబోజిపల్లి బ్రిడ్జి నుండి అవుట్ డోర్ స్టేడియం వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడా సంఘాలు,ఒలింపిక్ అసోసియేషన్, వ్యాయామ ఉపాధ్యాయులు, యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా యువ జన, క్రీడల అధికారి వై.దామోదర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

బతుకమ్మ టెండర్లలో అవకతవకలు..కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 3, ప్రభాతవార్త : హుస్నాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించిన బతుకమ్మ టెండర్‌ల ప్రక్రియలో అవక తవకలు జరిగాయని, దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చిన్న బతుకమ్మ, పెద్ద బతుకమ్మ టెండర్ల విషయంలో అధికారులు ఏ పత్రికలో ప్రకటన ఇవ్వలేదని, కనీసం టెండర్‌కు సంబందించిన విషయాన్ని నోటీస్ బోర్డు పై అంటించకపోవడం అనుమానాలను దారితీస్తుందన్నారు. ఈ విష యాన్ని మున్సిపల్ ఏఈని అడిగితే కాంటాక్టు దక్కించుకున్న వారి పేరు గోప్యంగా ఉంచుతామనడం విడ్డూరంగా ఉందన్నారు. జరిగిన టెండర్ ద్వార టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్‌లు పనులు చేయకుండా డబ్బులు దండుకునే ప్రయత్నం సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎనగందుల శంకర్, డేగల వెంకటేష్, సుధాకర్, వేల్పుల రాజు, రాంబాబుతో పాటు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

డిజిటల్ సర్వేలో తప్పులు దొర్లకుండా చూసుకోవాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ఏ ఒక్క వ్యక్తి మిస్ కాకుండా అన్ని కుటుంబాల వివరాలను పక్కాగా నమోదు చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని 34వ వార్డు పారు పల్లి వీధిలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల కోసం అధికా రులు నిర్వహిస్తున్న కుటుంబ వివరాల నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నమోదు కార్యక్రమాన్ని దగ్గరుండి పరిశీలించి కొన్ని కుటుంబాలలోని సభ్యుల వివరా లను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రజలకు ఎన్నో విధాలుగా లబ్ది చేకూర్చే ఫ్యామీలీ డిజిటల్ కార్డు తయారీకి అధికారులు తయారు చేస్తున్న జాబితా ఎలాంటి తప్పులకు తావు లేకుండా ఏ ఒక్క వ్యక్తి మిస్ కాకుండా కుటుంబ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఆయన వెంట ఆర్డీఓ సదానందం, రెవెన్యూ, మున్సి పల్ అధికారులు ఉన్నారు. అంతకుముందు కుకు నూర్‌పల్లి మండలం ముగ్దుంపూర్ గ్రామంలో కుటుంబ డిజిటల్ కార్డు నంబరు తయారు కోసం కుటుంబ సభ్యుల వివరాల నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలి...

కొండపాక, అక్టోబరు 3, ప్రభాతవార్త

తెలంగాణ డిజిటల్ కార్డు సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. గురు వారం కుకునూరుపల్లి మండలం ముద్దాపూర్‌లో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని ఆకస్మి కంగా అయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో తప్పులు దొర్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులై ప్రతి ఒక్కరికి తెలంగాణ డిజిటల్ కార్డు అందించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నూతన దంపతులకు కార్డులను అందించేలా చూడలన్నారు. డిజిటల్ సర్వే కోసం ముద్దాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకొవడం జరిగిందన్నారు. అధికారులు మూడు బృందాలుగా గ్రామంలో సర్వే నిర్వహిస్తు న్నారని తెలిపారు.

కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ఎంపిఒ విష్ణు ఇధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ నెల 3వ తేదీ నుండి 8వ తేది వరకు గ్రామంలో సర్వే నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ మల్లి కార్జున్‌రెడ్డి తెలిపారు.

అధికారులు నిర్వహిస్తున్న డిజిటల్ కార్డుల నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మను చౌదరి

బిఆర్ఎస్ ఎమ్మెల్యేకి నిరసన సెగ

కొడి గుడ్లను ఎమ్మెల్యే కారుపైకి విసిరిన కాంగ్రెస్ నాయకులు

దుబ్బాక (అక్కర్‌పేట భూంపల్లి), అక్టోబరు 3, ప్రభాతవార్త: దుబ్బాక నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. ఇటీవల దుబ్బాకకు వచ్చిన రాష్ట్ర మంత్రి కొండ సురేఖపై సామాజిక మాధ్యమాల్లో అసభ్య వ్యాఖ్యలతో ట్రోలింగ్ చేయడం వెనుక దుబ్బాక బిఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి హస్తముందని ఆరోపిస్తూ దుబ్బాక పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలు అందించేందుకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వస్తున్న క్రమంలో పట్టణ ప్రారంభంలో శివాజీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే కారును అడ్డుకోవాడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించారు. అలాగే ఎమ్మెల్యే కారుపై కోడి గ్రుడ్లను విసురగా త్రూటిలో తప్పి గుడ్డు ఎమ్మెల్యే కారుకు దూరంగా పడింది. ఇట్టి విషయం గమనించిన బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహానికి గురై కాంగ్రెస్ నాయకులపైకి దాడికి ప్రయత్నించగా పోలీసులు చొరవ తీసుకుని ఇరువురిని అడ్డుకున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. ఒక్కసారిగా దుబ్బాకలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే డౌన్ డౌన్ అని నినాదాలు చేయగా బిఆర్ఎస్ నాయకులు సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసుకున్నారు.

సర్వేలో అన్ని వివరాలు నమోదు చేయాలి : ఆర్డీవో

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబరు 3 ప్రభాతవార్త: అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం జరుగుతున్న సర్వే పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి, ఆర్డీవో రమాదేవి తెలిపారు. గురువారం మెదక్ మున్సిపల్ పరిధిలో ఎంపిక చేసిన కుటంబాలలో నేటినుండి 7వ తేదీవరకు జరిగే డిజిటల్ కార్డు జారీ ప్రక్రియకి సంబంధించిన సర్వేను గురువారం మున్సిపాలిటీ పరిధలోని ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేరు, జెండర్, పుట్టిన తేదీ, వయస్సు, కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, ఆధార్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా ఏ ఒక్కటి మిస్ కాకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి రోజు కనీసం 50 కుటుంబాలలో సర్వే అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకి నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి కావాలన్నారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న బృందాల వారికి తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తహశాల్దార్‌లు పాల్గొన్నారు.

సర్వే తీరును పరిశీలిస్తున్న నోడల్ అధికారి, ఆర్డీవో రమాదేవి

వ్యాధుల నిర్ధారణలో ల్యాబ్ టెక్నిషియన్ పాత్ర కీలకం

-డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ గాయత్రి దేవి

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 3, ప్రభాతవార్త:

ప్రజలకు సోకిన వ్యాధుల నిర్ధారణలో ల్యాబ్ టెక్నిషియన్‌ల పాత్ర కీలకంగా ఉంటుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రిదేవి అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ల్యాబ్ టెక్నిషిన్‌లతో డటీాక్టర్ గాయత్రి దేవి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రిదేవి మాట్లాడుతూ వ్యాధుల నిర్ధారణలో పరీక్షలు ప్రముఖ పాత్ర వహిస్తాయని, అందుకు ల్యాబ్ టెక్నిషియన్లు నైపుణ్యాన్ని పెంచుకో వాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న టెక్నాలజీని టెక్నిషియన్లు ఉపయో గించుకోవాలన్నారు. టిబి నిర్ధారణలో భాగంగా ఉమ్మి పరీక్షలు పెంచాలని, టీబి వ్యాధిని ముందస్తుగానే గుర్తించి చికిత్స అందిస్తే టిబి వ్యాధిని 2025 నాటికి జిల్లాలో టిబిని గణనీయంగా అరికట్టవచ్చన్నారు. తెలం గాణ హబ్‌కు పరీక్షల నిమిత్తం విరివిగా రక్తనమూనాలను జిల్లా కేంద్రానికి పంపించి ప్రజలకు నాణ్యమైన సేవలందించడంలో ల్యాబ్ టెక్నిషియన్లు ముందుండాలని సూచించారు. మలే రియా, డెంగ్యూ, చికున్‌గున్యా, మధుమేహం తదితర వ్యాధులను అరి కట్టడంలో తత్కాలపరీక్షలు చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. సంగారెడ్డి వైద్య కళాశాల పాథాలజిస్టు డాక్టర్ మాధవి పరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నిషియన్లకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. పరీక్షల ఫలితాలను ఎప్పిటికప్పుడు ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎలా నమోదు చేయాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా టిబి నిపుణులు డాక్టర్ అరుణ, డాక్టర్ రజిని పాల్గొన్నారు.

బాలా త్రిపురదేవిగా దుర్గామాత దర్శనం

-ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

అల్లాదుర్గం, అక్టోబరు 3, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన అల్లాదుర్గంలో దుర్గామాత ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రారంభం అయ్యాయి. దుర్గామాతను బాలా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. అమ్మవారి సన్నిదిలో ఉదయం, సాయంత్రం అర్చకులు శ్రీలం కోట ప్రవీణ్‌శర్మ అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులతో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, తీర్థ ప్రసాదాలు అందించనున్నారు. మంటపాన్ని రంగు పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.

వైభవంగా దేవి శరన్నవరాత్రులు ప్రారంభం

చిన్నశంకరంపేట,అక్టోబర్ 3,ప్రభాతవార్త:

దేవి శరన్నవరాత్రులు మండల వ్యాప్తంగా గురువారం నాడు వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధి కొర్విపల్లిలోని దుర్గామాత అమ్మవారు మొదటి రోజు బాల త్రపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చింది. గాయత్రి దేవి, అన్నపూర్ణదేవి, మహాలక్ష్మీ దేవి, మహచండీ దేవి, లలితా దేవి, సరస్వతి దేవి, దుర్గాదేవి, మహిషాసురమర్దిని, రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తుంది. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి,తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

పారపాట్లు లేకుండా డిజిటల్ సర్వే

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

చిన్నశంకరంపేట, అక్టోబరు 3,ప్రభాతవార్త:

డిజిటల్ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధి కామారం గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబ డిజిటల్ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కలబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. పైలట్ గ్రామంగా చిన్నశంకరంపేట మండలంలోని కామారంను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. సర్వే పర్యవేక్షణ నోడల్ అధికారిగా ఆర్డీవో రమాదేవి వ్యవహరిస్తారని, సర్వేలో రెండు టీంలను ఏర్పాటు చేశామని, ప్రతి టీంకు నలుగురు సిబ్బంది ఉంటా రని తెలిపారు. డిజిటల్ కార్డు సర్వేలో కుటుంబ సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని అధికారు లను ఆదేశించారు. ఒక రాష్ట్రం, ఒక కార్డు ద్వారా ప్రతి కుటుంబానికి ఒక గుర్తింపు కార్డు ఉంటుందని తెలిపారు. మహిళలు కుటుంబ పెద్దగా ఉంటారని చెప్పారు. కొత్తగా కుటుంబంలోకి వచ్చిన వారు, జన్మించిన పిల్లల వివరాలను పొందుపర్చడంతో పాటు చనిపోయిన, వివాహం చేసుకొని వెళ్లిన వారి వివరాలను తొలగించాలన్నారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ ఫొటోలను తీయాలని అధికారు లకు సూచించారు. ఐదు రోజుల్లో కుటుంబ సర్వే పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ మన్నన్, ఎంపీడీవో దామోదర్, ఎంపీవో గిరిజారాణి, పంచాయతీ కార్యదర్శి సుహాసిని ఉన్నారు.

సర్వేను పకడ్బందిగా నిర్వహించాలి...

నర్సాపూర్, అక్టోబరు 3, ప్రభాతవార్త:

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం ప్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పైలెట్ ప్రాజెక్ట్‌గా నర్సాపూర్ మున్సిపల్ పరిధి లోని 8వ వార్డులో, గొల్లపల్లి గ్రామంలో నిర్వహి స్తున్న ఫ్యామిలీ డిజిటల్‌కార్డు సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫ్యామలీ డిజిటల్ కార్డు సర్వే చేస్తున్న టీం సభ్యులు పకడ్బందీగా నిర్వహిం చాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు, ఫొటోలు తదితర ఆంశాలను సేకరించాలని ఆదేశించారు. కార్య క్రమంలో గొల్లపల్లిలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఎంపి డివో మధులత, ఎంపీవో వైద్య శ్రీనివాస్, పంచా యతీ సెక్రటరీ, సర్వే టీం సభ్యులు గ్రామస్తులు పాల్గొనగా నర్సాపూర్‌లో కౌడిపల్లి తహసీల్దార్ ఆంజ నేయులు, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, మేనేజర్ మధుసూదన్, కౌన్సిలర్ పంబళ్ల రాం చందర్, సర్వే టీం సభ్యులు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కామారం గ్రామంలో డిజిటల్ సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య

అత్యాచారం చేసిన నిందితుడికి కఠిన శిక్ష పడేలా

సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తా

ఎమ్మెల్యే,ప్రభుత్వ విఫ్ ఐలయ్య

కొమురవెల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త : మండల పరిధిలోని గురు వన్నపేటలో మైనర్ బాలికపై లైగింక వేధింపులకు పాల్పడిన నిందితునికి కఠిన శిక్షపడేలా సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి,కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేష్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమతో కలిసి బాధిత కుటంబీకులను గురువారం పరామర్శించి ధైర్యం కల్పించారు. కురుమ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలిక అత్యాయారం ఘటనపై ఆయన విచారం వ్యక్తం చేశారు. సమాజంలో ఇలాంటి అత్యాచార ఘటనలు జరగడం బాదాకరమన్నారు. అత్యాచార బాధితురాలు మైనర్ బాలికకు కుటుంబీకులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నిందితుడికి తక్షణమే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.బాధితురాలు ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు విచారణ చేసి మెరుగైన వైద్యం అందేలా కృషి చేసూన్న అమ్మాయి చదువుతో పాట అన్ని విధాల కుర్మ సంఘం, ప్రభుత్వం చూసుకుంటుందని హామీ ఇచ్చారు. గ్రామంలో 15 మందిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని సీపీని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు పుష్పనగేష్, ఎల్లయ్య, రాములు, శ్రీశైలం, బాబు, ఐలయ్య, సత్యనారాయణ,అశోక్, మహేందర్, బీరయ్య, కనకయ్య, భూమయ్య, అరుణ్, శ్రీశైలం, కమలాకర్,శ్రీనివాస్, కమలాకర్, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

-డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్

పెద్దశంకరంపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త: గ్రామాలలో ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్ అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాల యంలో ఉపాధి హామీ టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శు లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే సంవత్స రానికిగాను గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టబోయే పను లను ప్రణాళికరూపంలో తయారు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ ద్వారా హార్టికల్చర్, అగ్రి ఇతర పనులను చేపట్టాలన్నారు. మండల పరిధిలోని మాడిచెట్ పల్లి, శివాయపల్లి తదితర గ్రామాలలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో విఠల్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో నవాజుద్దీన్, టీఏలు, ఎఫ్ఏలు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుపుతున్న పోలీసులు

చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

కొండపాక, అక్టోబరు 3, ప్రభాతవార్త : బోరు మోటర్లను, కరంటు వైర్లను చోరీ చేస్తున్న ఇద్దరు నిందితులను గురువారం కుకునూరుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం...దుబ్బాక పట్టణానికిచెందిన నూనె నర్సింలు, పానేటి ఎల్లయ్యలు కలిసి దొంగతానలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈనె 2న లకుడారం ఎక్స్‌రోడ్డువద్ద సిబ్బందితో కలిసి అయన వాహ నాలు తనిఖీ చ

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు ఘన సన్మానం

పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఎంపీ.అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 3,ప్రభాతవార్త: ఆదర్శనగర్‌లోని న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎం.అరవింద్‌కుమార్ యాదవ్, మైనార్టీ గురుకులాల చైర్మన్ ఫహీమ్ ఖురేషీ, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, పిసిసి సీనియర్ నేతలు గాలి అనిల్, భూపతిరెడ్డి, మహేష్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి జంటనగరాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

ప్రారంభమైన శరన్నవరాత్రులు

చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త: పండుగలు సనాతన ధర్మానికి ప్రతీకలు అని నగర తెలుగుదేశం ప్రార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వీధిలో నేతాజి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మంటపం వద్ద అమ్మవారు బాలాత్రిపురసుందరీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆత్మబంధు, కల్యాణందపీఠం పీఠాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ వారి శిష్యబృందం నాగరాజుశర్మ, సాయినాథశర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కందూరి కృష్ణ, వందన రాజగోపాల్, వికాస్‌చంద్‌జైన్, వలభ్ జైన్, సజ్జన్‌జైన్, పి.హరీష్ గుప్త, ఉదయ్‌కుమార్ గుప్త, అనీల్‌కుమార్, శరత్‌గుప్త, డి.చంద్రమోహన్‌గౌడ్, పి.శివకృష్ణ గౌడ్, టి.నగేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మంటపాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా శుక్రవారం అమ్మవారు గాయత్రిదేవి అలంకారంతో దర్శనమిస్తారు.

'వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంతో అమ్మవారు

చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త: భక్తులు తిలకిస్తుండగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య గురువారం శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాలు వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంగరంగ వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఆలయం ఈవో మాచర్ల దేవనాథం, ప్రధాన అర్చకులు బుగ్గాలక్ష్మీపతిశర్మ నేతృత్వంలో జరిగే ఈ ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారు అలంకారంతో దర్శనమిచ్చారు. కాగా శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకారంతో దర్శనమిస్తారు. కాగా ఉదయం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.

పారిశుద్ధ్య వ్యవస్థను మరింత ఆధునీకరించేందుకు చర్యలు

-కార్పొరేటర్ పావనీ వినయకుమార్

పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో అపరిశుభ్ర వాతావరణం లేకుండా పారిశుద్ధ్య వ్యవస్థను మరింత ఆధునీకరించే కార్యక్రమాన్ని వేగవంతం చేయబోతున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. గురువారం డివిజన్‌లో జరుగుతున్న సానిటైజేషన్, పారిశుద్ధ్య పనులపై కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిహెచ్ ఎంసి పారిశుద్ధ్య విభాగం జవాన్‌లు, ఎస్ఎఫ్ఏలు, రాంకీ సిబ్బందితో కలిసి పలు చెత్తకుండీల పాయింట్‌లను, రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదరం ఉన్న ప్రాంతాలను పర్యటించి చెత్తతొలగించడానికి జరుగుతున్న జాప్యంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్‌లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూడాలని సూచించారు. రాంకీ సిబ్బంది వాహనాలను ఎప్పటికప్పుడు చెత్తను తొలగించడానికి అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్పొరేటర్ వెంట జిహెచ్ఎంసి జవాన్ విజయ్, ఎస్ఎఫ్ఏలు రాజ్‌కుమార్, సోమేశ్, శివ, ఆనంద్, రాంకీ ఇంచార్జ్ భానుప్రకాశ్, డివిజన్ సూపర్‌వైజర్ మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు, వారి తల్లులు

జీడిమెట్ల, అక్టోబర్ 3, ప్రభాతవార్త టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. టివిఆరన మోడల్ హై స్కూల్ అపురూపకాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్ఆర్ నాయక్ నగర్‌లలో టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలు శోభాయమానంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థినుల తల్లులు పాల్గొన్నారు. చిన్నారులు రంగురంగుల పట్టు వస్త్రాలు ధరించి బతుకమ్మ పండుగకి శోభను చేకూర్చి, కోలాటం వంటి ఆటపాటలతో అలరించారు.

పేట్ బషీరాబాద్‌లోని సుచిత్ర వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ గన్ పార్క్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

దుర్గామాత పూజలో తరిస్తున్న యువతరం

ఖానాపూర్‌లో దుర్గామాత తొలిరోజు పూజలో పాల్గొన్న భక్తుల దృశ్యం

నార్సింగి, అక్టోబర్ 3 ప్రభాతవార్త : గండిపేట మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధిల్లోని యువతరం "దుర్గామాత" పూజల్లో తరిస్తున్నారు. యువకులు పెద్ద ఎత్తున దుర్గామాత మాలలు ధరించి చెప్పులు వేసుకోకుండా నడుస్తూ, కటిక నేలపై పవళిస్తూ, నిరంతరం అమ్మవారి నామజపాన్ని స్మరిస్తూ, రెండుపూటల చన్నీటి స్నానాలు చేస్తూ పూజలు నిర్వహిస్తున్నారు. దుర్గామాత నవరాత్రుల పాటు ఒంటిపూట భోజనం చేస్తూ తమలోని దుర్గుణాలను అణిచివేస్తూ, దేశం,ధర్మం,సమాజోద్ధరణకు ఉపయోగపడే సద్గుణాలను పెంపొందించాలని నిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దేవీనవరాత్రులు ముగిసేంత వరకు తమ తమ ఉద్యోగాలు నిర్వహిస్తూనే వ్రతాలను చేస్తున్నారు. ముఖ్యంగా పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ విద్యార్థులతో పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ సంవత్సరం దేవీనవరాత్రి వేడుకలలో భాగస్వాములు అవుతుండటం శుభపరిణామం. రాత్రి 9.గంటల నుంచి 12.గంటల వరకు అమ్మవారి మండపాల వద్ద చిన్నా,పెద్ద,ఆడ,మగ తేడా లేకుండా అందరూ అమ్మవారిని స్తుతిస్తూ భక్తిగీతాలాపన చేస్తున్నారు. దుర్గా నవరాత్రి వేడుకల ఆరంభంతో గండిపేట మండలమంతా ఆధ్మాత్మిక వాతావరణం కనిపిస్తుంది. పెద్దలు సైతం తమ బిడ్డలకు సనాతన ధర్మం గొప్పతనంను వివరిస్తూ మాలలు, వ్రతాలు వేయిస్తు, ప్రోత్సహిస్తున్నారు.

మొదటిరోజు పూజలందుకున్న అమ్మవారు

వెంగళరావు నగర్ జిటియస్ కాలనీ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవాలయంలో దసరా ఉత్సవాలలో చండీ హోమంలో పాల్గొన్న ఆలయ కార్యానిర్వాహణ అధికారి గుమ్మడిదల సుధాకర్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త : శ్రీ భవాని దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. వాడవాడలా ఆలయాల అమ్మవారి మండపాలలో దుర్గామాతకు భక్తులు పూజలు నిర్వహించారు. వెంగళరావునగర్ కాలనీలోని జిటియస్ శ్రీ వీరాజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో దేవదాయ ధర్మధాయ శాఖ ఆధ్వర్యంలో మొదటి రోజు అమ్మవారు శ్రీ భవాని దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అదేవిధంగా ఉదయం 8గంటల 30నిమిషాల నుంచి భక్తులచేత శ్రీ చక్రసహిత నవావరణ పూజ,చండీహోమం, నిర్వహించారు. అదేవిధంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో దేవదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి గుమ్మడిదల సుధాకర్ పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా గురువారం బోరబండలోని స్వరాజ్ నగర్ హరిహర క్షేత్ర దేవస్థానంలో అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రతి రోజు ఒక్కొక్క అలంకరణలతో ఈనెల 12తేది వరకు అమ్మవారు దర్శనం ఇస్తారని 11వ తేదిన ఉదయం 10గంటలకు చండీహోమం, పూర్ణాహుతి ఉంటుందని ఆలయ నిర్వాహకులు కలవల సత్యనారాయణ తెలిపారు.

నేడు హైకోర్టు ఆవరణలో మల్టీ స్పెషాలిటీ హెల్త్ ,బ్లడ్ క్యాంప్

చార్మినార్,అక్టోబరు 3 ప్రభాతవార్త : రాష్ట్ర హైకోర్టు ఆవరణలోని న్యూ ఫైలింగ్ సెక్షన్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈ నెల 4వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు నల్సా (న్యూఢిల్లీ) ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ హైదరాబాద్ ఉస్మానియా జనరల్ ఆసుపత్రి,నిర్మాణ్ ఆర్గనైజేషన్ (ఎన్‌జిఒ)సహకారంతో మల్టీ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్,బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను నిర్వహించనున్నామని తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ హైదరాబాద్ మెంబర్ సెక్రటరీ సిహెచ్ పంచాక్షరీ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ అలోక్ ఆరాధే మల్టీ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్‌ను ప్రారంభంచనున్నారని ఆయన తెలియజేశారు. గౌరవ అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ సుజోయ్ పాల్ హాజరవుతున్నారని ఆయన తెలిపారు.ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ బార్‌కౌన్సిల్ చైర్మన్ ఎ.నర్సింహ్మారెడ్డి,తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.రవీందర్ రెడ్డి,ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాకేష్ కుమార్ సహాయ్,నిర్మాణ్ సంస్థ సిఇఓ మయూర్ పట్నాలాతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని ఆయన వెల్లడించారు.

బాల త్రిపురసుందరీ దేవిగా అమ్మవారు

-బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

అత్తాపూర్ అక్టోబరు3,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.గురువారం బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటీ హాల్ భవనంలో ఏర్పాటు చేసిన అమ్మవారు మొదటిరోజు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.ఈ సందర్భంగా వేద పండితల ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాలను ధరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ....తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ,బస్తీవాసులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

బుద్వేల్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

అత్తాపూర్ అక్టోబరు3,ప్రభాతవార్త : ఎంగిలి పూల సంబురం ఊరూ వాడా బతుకమ్మ పండుగ ప్రారంభమైంది.నిండు అమావాస్య నాడు నెలవంక నేలకు దిగి ఆడబిడ్డల నెత్తిన పొడిచినట్టు వెలుగు పూల సంబురం వెల్లివిరిసింది.రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మలతో తొమ్మిది రోజుల పూల జాతరకు ఆడబిడ్డలు ఘనంగా స్వాగతం పలికారు.భక్తిశ్రద్ధలతో ఆడిపాడిన ఆడబిడ్డలు,తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్క చోటకు చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ హోరెత్తించారు.ఏమేమి పువ్వొప్పనే గౌరమ్మ ఏమేమి కాయొప్పనే గౌరమనమ అంటూ బతుకమ్మఉ ఆరాధించారు.ఆడిపాడిన అనంతరం కొలనులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల భాషకు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యం

చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అంగ్లంలో కూడా అనర్గళంగా మాట్లాడడమే తమ లక్ష్యమని విల్ టూ కెన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్, స్పోకెన్ ఇంగ్లీష్ కమ్యునికేషన్ స్కిల్ డెవలప్పర్ అర్రా రామేశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర పరిశోధన విద్యాసంస్థ సహకారంతో హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.

పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : రాజేష్ కుమార్

బహదూర్‌పుర మండలం తహసీల్దార్ చంద్రశేఖర్‌ను కలిసిన నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు

చార్మినార్,అక్టోబరు 3 ప్రభాతవార్త : బహదూర్‌పుర మండలం తహసీల్దార్ చంద్రశేఖర్‌ను గురువారం బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్) ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు.మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా నియోజకవర్గంలోని మూసీ పరివాహక ప్రాంతాలలోని ఇండ్లు ఆర్‌బిఎక్స్ మార్క్ వేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా బహదూర్‌పుర మండలం తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బహదూర్‌పుర నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో 354 ఇళ్లు మార్క్ చేయటం జరిగిందని వారందరికి పాతబస్తీ జంగమ్మెట్‌లోని 180 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను,మిగతా వారికి కొల్లూరు లేదా జియాగూడలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు 25 వేల రూపాయల నగదు కూడ అందజేయనున్నామని ఆయన తెలియజేశారు..బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్) మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని,మూసీ పరివాక ప్రాంతం ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు తరలి వెళ్లాలని ఆయన కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్నదని ఎవరికి అన్యాయం జరగదని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఇక్బాల్, అబేద్ అలీ, బారి, జాకీర్ హుస్సేన్,సిద్దేశ్వర్‌లు పాల్గొన్నారు.

శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాల్లో బాలాత్రిపురసుందరిగా అమ్మవారు

నాంపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త : తొమ్మిదిరోజులపాటు నేత్రపర్వంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మొదటిరోజు గురువారం పార్వతీ అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహణలో గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న మహాన్వితత శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 12 శనివారం వరకు పార్వతీ అమ్మవారికి శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు, ప్రతీరోజూ ఉదయం 5గంటల నుండి అమ్మవారి అభిషేకము; ఉదయం 9గంటలకు అమ్మవారి అలంకార దర్శనము; ఉదయం 10లకు అమ్మవారి హవనము, లఘు పూర్ణాహుతి, మహానివేదన; మధ్యాహ్నం 12గంటలకు మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ; రాత్రి 6.30గంటల నుండి శ్రీ లలితా సహస్రనామార్చన, నివేదన, మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు.

అమ్మవారి దివ్యాలంకరణలో భాగంగా 3వ గురువారం శ్రీబాలాత్రిపుర సుందరీదేవి; 4 శుక్రవారం శ్రీవైష్ణోదేవి; 5 శనివారం శ్రీగాయత్రిదేవి; 6 ఆదివారం శ్రీఅన్నపూర్ణాదేవి అలంకరణతోపాటు ఉదయం 9లకు లక్షపుష్పార్చన, మధ్యాహ్నం 12.30లకు అన్నదానం); 7 సోమవారం శ్రీలలితాదేవి; 8 మంగళవారం శ్రీమహాలక్ష్మీదేవి; 9 బుధవారం శ్రీసరస్వతీదేవి; 10 గురువారం శ్రీదుర్గాదేవి అలంకారంతోపాటు (ఉదయం 9 గంటలకు చండీహోమం); 11 శుక్రవారం శ్రీమహిషాసురమర్ధినిదేవి; 12 శనివారం శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారంతోపాటు విజయదశమి పర్వదినం సందర్భంగా ఉదయం 9గంటలకు మహాపూర్ణాహుతి, రాత్రి 6గంటలకు శమీపూజ) పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు నిర్వహిస్తారని ఆలయ కమిటీ పేర్కొంది.

ఉప్పల్ మెట్రో స్టేషన్ హత్య కేసు చేధించిన పోలీసులు

ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎసిసి చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి, డిఐ రామలింగారెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 3 ప్రభాతవార్త : ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద కొద్ది రోజుల క్రితం అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన వ్యక్తి కేసును పోలీసులు చేధించారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్కాజిగిరి ఎసిపి చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి, క్రైం సిఐ వై.రామలింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. ఇద్దరు యాచకుల మధ్య ఏర్పడిన గొడవ హత్యకు దారి తీసిందని ఎసిపి చక్రపాణి తెలిపారు.గత నెల 23వ తేదిన ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద సంగారెడ్డి జిల్లా నల్లంపల్లికి చెందిన బ్యాగరి లాలయ్య (40) అనే వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. అయితే అదే ప్రాంతంలో ఉంటున్న తిరుమలగిరి మండలం, కుమ్మరిగడ్డకు చెందిన బెల్లి రమేష్(37) అనే వ్యక్తితో గొడవ పడినట్లు తెలిపారు. గతంలో తాగిన మైకంలో వీరి మధ్య తగాదాలు ఉన్నాయని, గత శత్రుత్వం కారణంగా కర్రతో శరీరంపై తీవ్రగా గాయపర్చడంతో అతను తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మద్యానికి బానిసగా మారి వీరు పలుమార్లు గొడవ పడ్డారని తెలిపారు. మొదట అనుమానాస్పద కేసుగా నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగి గొడవే హత్యకు కారణమని తేల్చారు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

మరో కేసులో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ : ఉప్పల్‌లో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మల్కాజిగిరి ఎసిపి చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. ఒడిస్సాలోని బలాదియా గ్రామానికి చెందిన లోక్‌నాథ్ ప్రధాన్ (19) నాచారంలోని ఒక కంపెనీలో పనిచేస్తూ ఉప్పల్ చిలుకానగర్ బొడ్రాయి వద్ద నివాసం ఉంటున్నాడు. అయితే గత కొద్ది రోజులుగా సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి పొడి తెచ్చి ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో చిలుకానగర్ వద్ద గంజాయి విక్రయిస్తుండగా అతనిని పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రెండు కిలలో పొడి గంజాయి, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ చిరంజీవి, టి.మధు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయలు విక్రయిస్తూ బైక్ దొంగతనాలు : కూరగాయలు విక్రయించినట్లు నటిస్తూ రోడ్లపై తిరుగుతూ బైక్ దొంగతనాలకు పాల్పడుతన్న ఒక యువకుడిని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్‌పేట ప్రేమ్‌నగర్‌కు చెందిన ముదావత్ శంకర్ (24) కూరగాయల విక్రయాలు చేస్తుంటాడని తెలిపారు. అయితే గత కొంత కాలంగా పార్కింగ్ చేసిన వాహనాలు చోరీ చేస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో తాగడుకు బాసిసగా మారి పలు ప్రాంతాల్లో వాహనాలు చోరి చేసినట్లు తెలిపారు. రామంతాపూర్ భరత్‌నగర్‌లో మహేష్‌కుమార్‌గౌడ్ అనే వ్యక్తి వాహనం చోరీ చేసి పరారైనట్లు తెలిపారు. గతంలో చైతన్యపురి పిఎస్‌లో 8 కేసులలో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. అతని వద్ద నుంచి రెండు వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

చోరీకి గురైన సెల్‌ఫోన్లు అప్పగింత : ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీకి గురైన 16 సెల్‌ఫోన్లను పోలీసులు బుధవారం బాధితులకు అప్పగించారు. ఉప్పల్ పిఎస్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చోరీకి గురైన సెల్‌ఫోన్లతోపాటు, పడిపోయిన ఫోన్లు స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించినట్లు ఎసిపి చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి, ఎస్ఐ రామలింగారెడ్డి తెలిపారు. మొత్తం 16 ఫోన్లు అప్పగించామని, ఫోన్ పోయిన వెంటనే సిఇఐఆర్ ఫోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వీటి విలువ సుమారు రూ.3లక్షల 20 వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

ఉపరపల్లిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

అత్తాపూర్ అక్టోబరు3,ప్రభాతవార్త : అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని ఆ అమ్మవారిని మనస్ఫూర్తిగా పలువురు నాయకులు కోరుకున్నారు.గురువారం శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఉప్పరపల్లిలోని రెడ్డి బస్తి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసిన అమ్మవారిని పలువురు నాయకులు దర్శించుకొని ఉప్పరపల్లి గ్రామస్తులు ,కాలనీవాసులు యువకులతో కలిసి పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అమ్మవారి విగ్రహాన్ని తెచ్చి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారని అమ్మవారి అనుగ్రహం ఉంటే అంత శుభలే జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బొక్క బాల్ రెడ్డి,సామా ఇంద్రపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,సత్తిరెడ్డి జీవరెడ్డి,నరసింహా రెడ్డి,మల్లారెడ్డి,రామ్ రెడ్డి, జైపాల్ రెడ్డి,సుమన్ రెడ్డి,సుధాకర్ రెడినడ,ప్రభాకర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,నరసింహ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి,ప్రశాంత్ సుధాకర్ గోపి మధు, ఉదయ్ కాంత్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,అజయ్ కాంత్ రెడ్డి,మణికాంత్ ,పాల్గొన్నారు.

అమ్మవారికి ఎమ్మెల్యే పూజలు

పూజలు చేస్తున్న చంద్రశేఖరశర్మ సిద్ధాంతి, వేద పండితులు

బాల త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

వర్గల్, అక్టోబరు 3 (ప్రభాతవార్త): మండలకేంద్రంలోని శ్రీవిద్యాధరి క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో అంకురార్పణ చేయడం జరిగింది. మొదటి రోజు విద్యాసరస్వతి అమ్మవారు బాల త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య గణపతిపూజ, పుణ్యాహవచనము, మహాభిషేకము, మూలమంత్ర హవనము, చండీ హోమం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

అపోలో కళాశాలలో బతుకమ్మ వేడుకలు

కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకల దృశ్యం

హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 3, ప్రభాతవార్త : పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ప్రిన్సిపాల్ వేముల గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తీరొక్క పూలను తీసుకువచ్చి బతుకమ్మను పేర్చారు. అనంతరం సాంప్రదాయ దుస్తూలతో ఆటలు ఆడి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేవుళ్ళను పూజించేందుకు వాడే పూలను దేవుళ్లుగా కొలిచి పండగ నిర్వహించడం ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వడిచర్ల రాజేంద్రప్రసాద్, వేముల సమత, మనుష, జ్యోతి, సుజారాణి, అధ్యాపకేతరులు పెట్టుగడి అరుణ తదితరులు పాల్గొన్నారు.

రూ.5 వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలి

మాట్లాడుతున్న మల్లికార్జున్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 3, ప్రభాతవార్త : పేద రెడ్లిలకోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆదుకోవాలని జిల్లా రెడ్డి జెఎసి అధ్యక్షులు అయిలేని మల్లికార్జునరెడ్డి కోరారు. గురువారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర రెడ్డి జెఎసి ఆధ్వర్యంలో ఈనెల 6న హైదారాబాద్ శిల్ప వేదికలో జరగనున్న రెడ్డి ప్రజాప్రతినిధుల సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సన్మాన మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రెడ్డి ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సమస్యలపై సిఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో రెడ్డి జెఎసి ప్రతినిధులు విష్ణువర్ధన్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, రాజిరెడ్డి, పద్మ, గాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, భూపతిరెడ్డి, శ్యామ్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

దుబ్బాక ఎమ్మెల్యే కాన్వాయ్‌పై దాడి దారుణం

-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న కరుణాకర్‌రెడ్డి

మర్కుక్, అక్టోబరు 3 (ప్రభాతవార్త): దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాన్వాయ్‌పై కాంగ్రెస్ నాయకుల దాడి చేయడం దారుణమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మర్కుక్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు బాధ్యతను మరిచిపోయి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు గూండాగిరి చేస్తున్నారని, ప్రజా రాజ్యమని చెప్పుకుంటూ గూండా రాజ్యం చేస్తున్నారని విమర్శించారు. దుబ్బాకలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కాన్వాయ్‌పై కాంగ్రెస్ శ్రేణులు గుడ్లతో దాడిచేసి అడ్డుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ నేతలపై ఇలాగే దాడులుచేస్తే తిరిగి ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యే కాన్వాయ్‌పై దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ఫ్యామిలీ మెంబర్స్ కార్డు సర్వే

గజ్వేల్ టౌన్, అక్టోబర్ 3 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో ఫ్యామిలీ మెంబర్స్ కార్డు సర్వే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఫ్యామిలీ మెంబర్స్ కార్డు సర్వేకు మున్సిపల్ పరిధిలోని 17వ వార్డును పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, స్థానిక కౌన్సిలర్ దుంబాల లక్ష్మి కిషన్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, ఆర్పీలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఫ్యామిలీ మెంబర్స్ కార్డు సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

స్థాయికి మించి మాట్లాడితే ఊరుకునేదిలేదు

మైనంపల్లిపై గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మైనంపల్లిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబరు 3 (ప్రభాతవార్త): కెటిఆర్, హరీష్‌రావులపై ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మైనంపల్లి హన్మంతరావును హెచ్చరించారు. గురువారం గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో మైనంపల్లి హన్మంతరావుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హరీష్‌రావు, కెటిఆర్‌లపై అసభ్య పదజాలంతో దూషించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు స్థాయికి మించి విమర్శించడం మంచిపద్ధతి కాదన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఆర్‌అండ్‌ఆర్‌కాలనీలో ప్రజల మధ్య మాట్లాడేటప్పుడు అసభ్యంగా మాట్లాడడం కూడదని, ఇది ఒక రాజకీయనాయకుని లక్షణం కాదన్నారు. మైనంపల్లి మతిభ్రమించి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని, ప్రజా జీవితంలో ప్రజల కష్టసుఖాలలో భాగమై పనిచేస్తే ప్రజలు గుర్తిస్తారు తప్ప నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ప్రజలు హర్షించరన్నారు. మైనంపల్లి కేవలం మీడియాలో ప్రాతినిధ్యం వహించడం కోసం, అధిష్టానం మెప్పు కోసం మాత్రమే చిల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలోని పెద్ద నాయకులను తిట్టడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిలోపడవచ్చని చిల్లర ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఒక బాధ్యతా యుతమైన ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ఇతర పార్టీ నాయకులపై పెట్రోల్ పోసి అంటిస్తానని కార్యకర్తలను రెచ్చగొట్టి మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గతంలో మైనంపల్లికి నేర చరిత్ర కారణంగానే నగర బహిష్కరణకు గురయ్యారని గుర్తు చేశారు. ఇలాంటి నేర చరిత్ర కలిగిన మైనంపల్లి వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకొని తక్షణమే అతని పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పార్టీ మండలఅధ్యక్షుడు బెండె మధు, కౌన్సిలర్లు బబ్బూరి రజిత,చందు, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, బొల్లారం ఎల్లయ్య, గుంటుకు రాజు, ఆర్‌కె.శ్రీనివాస్, కల్యాణ్‌కార్ శ్రీనివాస్, రమేష్, ఉమర్, నిజాం, హన్మంతరెడ్డి, శివకుమార్, నాగులు, ఎల్లం పాల్గొన్నారు.

పైలెట్ ప్రాజెక్టుగా కుడుగుంట

జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

మర్పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త : ఫ్యామిలీ డిజిటల్ కార్డు మంజూరికి మర్పల్లి మండలంలోని కుడుగుంటగ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. గురువారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులు నాయకులతో కలసి కుటుంబ సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ ఫ్యామిలి డిజిటల్ కార్డు మంజురికి ముందుగా జిల్లాలోని కుడుగుంట గ్రామాన్ని ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. అధికారులు ప్రతి ఇంటికి సర్వే కోసం వస్తారని కుటుంబ వివరాలు ఇచ్చి అధికారులకు సహకరించా లని ప్రజలను కోరారు. ఎలాంటి రెవెన్యూసమస్యలు లేకుండా పరిష్కరిస్తా మని తెలిపారు. రెవెన్యూ సదస్సుఏర్పాటుకు కలెక్టర్‌లో చర్చి స్తామని అన్నారు. ఉచిత విద్యుత్తుగాని సబ్సిడీ గ్యాస్‌గాని రాని వారు ఎంపిడిఒ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ వద్దకు వెళ్లి తమ వివరాలు ఇవ్వాలని ఆయన కోరారు. బ్లాక్ టు అధక్షులు కృష్ణారెడి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు సురేష్‌యాదవ్ లు మాట్లాడుతూ అధికారుల సర్వేకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రతేక చోరవతో కుడుకుంట గ్రామాన్ని నుతన గ్రామపంచాతిగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధరణితో పలు భూ సమస్యలు ఉన్నాయని ప్రజలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూతిరగవలసి వస్తుందని భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు ఎర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం సర్వేను ప్రారంభించారు ఈసమావేశంలో తాసిల్దార్ మునిరోదీన్, ఎంపిడీవో రాజమల్లయ్య, పలువురు అధికారులు, నాయకులు రాములు యాదవ్, రామేశ్వర్, దివాకర్, పసియోద్దీన్, సురేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కొండారెడ్డిపల్లిలో ఎస్‌పిడిసిఎల్ సిఎండి

సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా కొండారెడ్డిపల్లి ఎంపిక త్వరలో గ్రామానికి సోలార్ వెలుగులు

కొండారెడ్డిపల్లి గ్రామంలో వర్యటిస్తున్న సీఎండీ,కలెక్టర్

కొడంగల్,అక్టోబర్ 3ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమం త్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రతి నిత్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని తెలంగాణా రాష్ట్ర ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముశ్రఫ్ ఫరూఖీ,వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,టీజీ రెడ్‌కో చైర్మేన్ అనిల,కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి,ఆర్‌ఆర్ జోన్ సీఈ అనంద్‌లు గురువారం సందర్శించారు.సోలార్ విద్యుత్‌ను అందించడానికి పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం కొండారెడ్డిపల్లి గ్రామాన్ని ఎంపిక చేసిందని అధికారులు తెలిపారు. త్వరలోనే గ్రామానికి సోలార్ విద్యుత్ వస్తుందని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రాన్స్‌కో సిబ్బంది నిర్వహించిన సర్వేలో ఏవైనా సమస్యలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో ఫిరా ్యదు చేసి సరి చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సోలార్ వ్యవస్థకు ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు పలువురు సీఎండీ ముశ్రఫ్ ఫరూఖీ, కలెక్టర్ ప్రతీక్ జైన్‌లను సన్మానించారు.కాగా 2014లో కొడంగల్ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి రెండోసారి విజయం సాధించిన అనంతరం కొండారెడ్డిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్నారు.ఆయన హయంలో గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేశారు.రోడ్డు లేని గ్రామానికి అప్పట్లో రహదారి మంజూరీ చేయించారు. కొడంగల్‌లోని తన నివాసం నుంచే బీటీ రోడ్డు వేయించారు.గ్రామానికి అసరమైన ట్రాన్స్‌ఫార్మర్‌లు మంజూరీ చేయించారు.మురుగు కాల్వల నిర్మాణం ,సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరీ చేయించారు.గ్రామంలో పాఠశాలకు అదనపు గదులు మంజూరీ చేయించారు.ప్రస్తుతం రాష్ట్రంలోనే తొలిసారిగా తాను దత్తత తీసుకున్న కొండారెడ్డిపల్లి గ్రామానికి కరెంటు కొరత లేకుండా చేయిస్తున్నారు. సోలార్ పవర్‌ను అందించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల బృంధం సర్వే నివేదికను ప్రభుత్వానికి అందించారు.గ్రామంలో 153 ఇండ్లకు గాను కొక్కో ఇంటికి 3 కిలోవాట్లు చోప్పున 459 కిలోవాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నారు. త్వరలోనే వ్యవసాయ బోర్లకు సోలార్ వ్యవస్థను బిగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్‌ఈ సంజీవరెడ్డి,తాండూర్ డీఈ భానుప్రసాద్, కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్,తాండూర్ ఏడీఈ ఆదినారాయణ,కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై అవగాహన

ఆదిభట్ల అక్టోబరు 3, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసు కుని ఏర్పాటు చేసిన ఫ్యామలీ డిజిటల్ కార్డు కార్యక్రమం పైలట్ ప్రాజెక్టులో భాగం గా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్ రెడ్డిలు హాజరైయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఏర్పాటు కార్యక్రమం ఆదిభట్ల మున్సిపాలిటీలో ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం మున్సిపాలిటీలోని 9వ వార్డులో కాలనీలో తిరుగుతూ ప్రజల నుండి వినతపత్రాలను స్వీకరించి వారికి ఫ్యామిలీ డిజిటల్ కార్డుపై అవగా హన కార్యక్రమం చేశారు. ప్రజల నుండి కూడా సహకారమందడంతో త్వరలోనే కార్యక్రమం పూర్తి కావస్తుందని మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిసి శేఖర్ గౌడ్, ప్రజలు, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పోలీస్ అధికారుల బదిలీలు

వికారాబాద్ జిల్లాప్రతినిధి ప్రభాతవార్త :

మల్లీ జోన్-2,ఐజిపి సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీస్ అధికారులు బదిలీలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు.తాండూరు టౌన్ ఇన్స్‌పెక్టర్ సంతోష్,కరణ్ కోట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌లు ఐజి ఆఫీస్‌కు అటాచ్ మరియు పెద్దేముల్ ఎస్ఐ గిరెన్న,యాలాల ఎస్ శంకర్‌లు ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ ఐజిపి సత్యనారాయణ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

హామీలు నెరవేర్చలేక దౌర్జన్యాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక (అక్కర్‌పేట భూంపల్లి), అక్టోబర్ 3, ప్రభాతవార్త: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్ములేక కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ రాజకీయాలకు పాల్పడుతుందని ఎమ్మేల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దుబ్బాకలో విలేకరుల సమావేశంలో ఆయన గురువారం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ గెలిచిన 100 రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాను అని చెప్పి ఇప్పటికీ హామీలను నేరవేర్చలేకపోతుందని ప్రభుత్వంపై మండిపడ్డాడు. ఎక్కడైన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రతిపక్షం అధికార పక్షాన్ని అడ్డుకుంటారని, ప్రజలతో కలసి పోరాటంచేస్తారు. కానీ రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏ ఒక్కరికి భయపడేది లేదని బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజలకోసం పోరాడుతామన్నారు. ఎమ్మెల్యే అయిన నేను నియోజకవర్గంలో సమావేశం నిర్వహించుకునే హక్కు లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యాక్షుడు ఎల్లారెడ్డి, నాయకులు కడతల రవీందర్ రెడ్డి, గన్నె భూంరెడ్డి, బండి రాజు, ఆస స్వామి, రొట్టె రాజమల్లు పంతులు, నాయకులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో ఎస్‌వి మాల్‌ను ప్రారంభిస్తున్న సినీ నటి రాశిఖన్నా

జహీరాబాద్‌లో ఎస్‌వి షాపింగ్ మాల్ ప్రారంభం

-ప్రారంభించిన సినీ నటి రాశీకన్నా

జహీరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా నియోజకవర్గమైన జహీరాబాద్ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎస్‌వి మాల్‌ను గురువారం సినీ నటి రాశీకన్నా ప్రారంభించారు. మాల్‌లని పట్టు సారా సెక్షన్‌లో పట్టుచీరలను రాశీకన్నా కొనుగోలు చేసి దుకాణంలో కొనుగోలును ఆరంభించారు. పట్టణంలో అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన షాపంగ్ మాల్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందని, పరిసర ప్రాంత ప్రజలు బహుదూర ప్రాంతాలకు పోకుండా జహీరాబాద్‌లోని దుకాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వి మాల్ యజమానులు అల్లాడి నర్సింలు, అనిల్‌జాజు, అల్లాడి వంశీ కృష్ణ, అల్లాడి, జాజు కుటుంబాల సభ్యులు, మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్, సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎంపి బిబి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

కొమురవెల్లి, అక్టోబరు 3,ప్రభాతవార్త : బాధిత కుటుంబీకులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆపార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని లెనిన్‌నగర్‌లో ఇటీవల గుండెపోటుతో మృతి చెదిన బత్తుల నర్సింలు, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు ప్రభాకర్ కుటుంబాలను ఆయన గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. అనంతరం నర్సింలు కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట పార్టీ నాయకులు సనాది భాస్కర్, కాయిత శ్రీనాథ్‌రెడ్డి, చెరుకు రమణారెడ్డి, జంగని రవి, రాకేం ప్రభాకర్, రమేష్, సనాది నాగరాజు, దాసరి శ్రీనివాస్, పర్శరాములు, దాసరి కిషన్, అమరేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సం బంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సచివాలయం నుండి రాష్ట్ర ఫౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శాంత కుమారిలతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి ఖరీఫ్ 2024-25 సీజన్ వరి ధాన్యం సేకరణ,డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ఉపాధ్యాయ నియామక ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు,సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను పరిశీలించి,ఖరిఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.వరి సేకరణ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు,పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరిధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. దొడ్డు బియ్యం,సన్న బియ్యం వేరు వేరుగా సేకరించే విధంగా ప్రణాళిక బద్ధంగా కార్యచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తాడిపత్రిలో తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అదేవిధంగా గొనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియను అక్టోబరు 5లోపు పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకా దేవిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ధ్రువీకరణ పత్రాల పరిశీలనను క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ సజావుగా జరగాలని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్లు లింగ నాయక్,సుధీర్,తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి,డిఆర్‌డిఒ శ్రీనివాస్,డిసిఎస్ఒ మో హన్ బాబు, డిఎంసిఎస్ విజయలక్ష్మి,వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పూడూర్‌లో అక్రమ కట్టడాలు నిలిపివేయాలి

మేడ్చల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త ః పూడూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 626లో చేపడుతున్న అక్రమ కట్టడాలను నిలిపివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు ఆ గ్రామానికి చెందిన మండల నాగమని వినతి పత్రం అందజేశారు. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 626లో ఉన్న 1.35 ఎకరాల భూమిపై కోర్టులో కేసు నడుస్తున్నదని ఆమె వినతిలో పేర్కొన్నారు. అయినప్పటికినీ ఈ స్థలంలో సమృద్ధి ఫుడ్ గ్రోసరీస్ ప్రతినిధి అలమలకల విష్ణుమూర్తి, వెలిచాల రాజశ్రీలు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని వినతిలో వెళ్లడించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

జమ్మి మొక్కను నాటిన శుభప్రద్ పటేల్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త ,మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ పిలుపు మేరకు జమ్మి మొక్కను నాటడం సంతోషంగా మాజీ రాష్ట్ర బిసి కమిషనర్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు.గుడి గుడి కో ఓ జమ్మి మొక్క కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ అనంతగిరి పద్మనా భ స్వామి,మూసి జన్మస్థలం బుగ్గరామలింగేశ్వర స్వామి,పూడూరు మండలంలోని దామగుండం ఆలయ ప్రాంగణంలో వేద పండితులతో కలిసి శుభప్రద్ పటేల్ జ మ్మి చెట్టు నాటారు.ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ....మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఊరు ఉరికో జమ్మిచెట్టు ,గుడి గుడికో జమ్మిచెట్టు అనే అద్భు తమైన కార్యక్రమం చేపట్టారని అ

బోరంచ నల్లపోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల దృశ్యం

బాలా త్రిపురసుందరి దేవిగా అమ్మవారు

మనూర్, అక్టోబరు 3, ప్రభాతవార్త: శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం మండల పరిధిలోని బోరంచ గ్రామంలోని శ్రీనల్లపోచమ్మ ఆలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన గురువారం అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో అమ్మవారిని విశేషముగా పంచామృత అభిషేకం, కుంకుమార్చన నక్షత్ర హారతి, మహా నైవేద్యం నిర్వహించారు. శరన్నతవరాత్రి ఉత్సవాలు ఆలయ ఈఓ శివ రుద్రప్ప సమక్షంలో ఆలయ అర్చకులు సిద్దుస్వామి, నాగయ్యస్వామి, ప్రవీణ్‌స్వామి, భక్తులు పాల్గొన్నారు.

ఏడుపాయల్లో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

వల్లకి సేవలో పీఠాధిపతి, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు

పాపన్నపేట, అక్టోబరు 3, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాత సన్నిధిలో గురువారం శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన పల్లకిలో ప్రతిష్టించుకుని రాజగోపురం నుంచి గోకుల్ షెడ్ వరకు ఊరేగింపుగా చేరుకున్నారు. గోకుల్ షెడ్‌లో తొగుట పీఠాధిపతి మాధవనంద సరస్వతి పూజారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవ విగ్రహాన్ని తిరిగి రాజగోపురానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్యఅతిథిగా హాజరుకాగా నాయకులు గోవింద్‌నాయక్, మాజీ ఎంపిపి చందన ప్రాశాంత్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఏడుపాయల మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పార్కా నర్సింలు, నరేందర్‌రెడ్డి, భారత్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

నేడు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనం...

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం అమ్మవారు గులాబీ రంగు పట్టు వస్త్రంలో అలంకరించుకుని గాయత్రిదేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఇఓ చంద్రశేఖర్ తెలిపారు.

ఆచార్య కళాశాలలో బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న లెక్చరర్లు, విద్యార్థులు

జహీరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త: పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలను లెక్చరర్లు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ గుత్త మాధవి ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. రంగురంగు పూలు, మొక్కలతో బతుకమ్మలను పేర్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల హరికుమార్, డైరెక్టర్లు వెంకట రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్ శెట్కార్, స్వాతి, రేణుక, అధ్యాపకులు నందుగౌడ్, దత్తు, రమేష్, నర్సింలు, సురేష్, నవీన, నికిత,దీపిక, శ్వేత, ఇర్షత్ సుల్తానా, కరుణ సన్మా, ప్రియాంక, మౌనిక పాల్గొన్నారు.

జెఎన్‌టియులో ...

బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

చౌటకూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలో బుతుకమ్మ సంబురాలు గురువారం ప్రారంభమయ్యాయి. చౌటకూరు మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ జేఎన్‌టియూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.నరసింహా ఆధ్వర్యంలో బోధన,బోధనేతర సిబ్బంది విద్యార్థినులు ప్రత్యేకంగా రంగురంగు పూలతో ఏర్పాటు చేసుకున్న బతుకమ్మలను కళాశాల ఆవరణలో ముగ్గులు వేసి బతుకమ్మను ముగ్తులపూ చేర్చుకుని డీజే సౌండ్ పెట్టుకుని బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్, అక్టోబరు 3, ప్రభాతవార్త: పట్టణంలోని తక్షిల పాఠశాలలో గురువారం 43వ తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ ఛాంపియన్-2024 జూనియర్ బాలుర, బాలికల పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు ఎమ్మెల్యేకు గౌరవ వందనం చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల విద్యార్థులు పాల్గొనే క్రీడలను, విద్యార్థుల నృత్య ప్రదర్శనను ఎమ్మెల్యే వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడిని తగ్గించుకుని ఉల్లాసాన్ని పెంచుకోవచ్చన్నారు. పోటీలు నారాయణఖేడ్‌లో జరగడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో తక్షిల స్కూల్ యాజమాన్య బృంధం, స్కూల్ కరస్పాండెంట్ శరత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్‌జిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రమేష్‌రెడ్డి, తెలంగాణ అసోసయేషన్ కార్యదర్శి ఐలయ్య, సంగారెడ్డి జిల్లా పీట కార్యదర్శి మారుతి, నారాయణ ఖేడ్ తాలుకా పీట ప్రెసిడెంట్ గణేష్, శంకర్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

అమ్మవారి మండపానికి రూ. 50 వేలు విరాళం

కొల్చారం, అక్టోబరు 3 ప్రభాతవార్త: ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న.. అన్న పదానికి అక్షర సత్యం చేస్తున్నాడు కొల్చారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామానికి చెందని మన్నె సాయిర్ చరణ్. గురువారం దుర్గా భవాని నవరాత్రులు పురస్కరించుకొని రంగంపేట గ్రామంలో నవరాత్రులు పూజలు అందుకుంటున్న అమ్మవారి మండపం కొరకు ఉత్సవ కమిటీ సభ్యులకు అక్షరాల 50 వేల రూపాయలు మన్నె సాయి చరణ్ అందజేయడం జరిగింది. ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ సాయి కిరణ్‌కు ఉండాలని కోరుతూ జై దుర్గా భవాని కమిటీ సభ్యులు కోరుతున్నారు. అలాగే దేవుని వెంకటాపూర్ గ్రామంలో దుర్గా భవాని విగ్రహానికి ఉత్సవ కమిటీ సభ్యులకు 20 వేల రూపాయల నగదును మన్నె సాయి చరణ్ అందజేశారు. ఈ సందర్భంగా సాయి చరణ్‌కు రంగంపేట, వెంకటాపూర్ గ్రామాల భక్త బృందం సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

పోలీసులకు సవాలుగా మారిన పదిలక్షల రికవరీ!

జోగిపేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:

కళ్లు మూసి తెరిచేలోపే స్వీట్‌హౌజ్ ముందు పార్కింగ్ చేసిన కారు అద్దాలను పగులగొట్టి అందులో నుంచి పదిలక్షల రూపాయలను ఎత్తుకెళ్లిన ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి పురుగతి లేదు. దీనికి ప్రధాన కారణం సిసి కెమెరాలు పనిచేయకపోవటమేనని చెప్పవచ్చు. ట్రాన్స్‌కో రిటైర్డ్ ఏడిఏ రవీందర్‌రెడ్డి జోగిపేటోని బ్యాంకులో నుంచి గత నెల 12న పది లక్షల రూపాయలను డ్రా చేసుకొని వచ్చి, జోగిపేట పోలీస్‌స్టేషన్ ఎదుట ఉన్న స్వీట్ హౌజ్‌లో స్వీట్ తీసుకోవడానికి వెళ్లాడు. కారు అన్ని డోర్లు రిమోట్‌లాక్ చేశారు. అయితే స్వీట్ తీసుకుని వచ్చేసరికి కారు అద్దాలు పగులగొట్టి ఉండటంతో పాటు అందులో పదిలక్షలు డ్రాచేసి ఉంచిన బ్యాగు కనిపించలేదు. దీంతో రవీందర్‌రెడ్డి వెంటనే జోగిపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఈ ఫిర్యాదు మేరకు జోగిపేట సిఐ అనిల్‌కుమార్,ఎస్ఐ పాండు బ్యాంకు, పోలీస్‌స్టేషన్ ఎదుట ఉన్న స్వీట్‌హౌజ్ వద్ద ఎవరైనా అనుమానంగా కనిపించారా అన్న వివరాలు పరిశీలించారు.

పోలీస్‌స్టేషన్ ముందునుంచే కారులో నుంచి పదిలక్షల చోరీ

సిసి కెమెరాలు పనిచేయకపోవటమే ప్రధాన లోపం..

జోగిపేటలో ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటుచేసి కొన్ని సంవత్సరాలు వాటి నిర్వహణ బాగానే చేసినప్పటికీ, ఆ తరువాత వాటి నిర్వహణను నిర్లక్ష్యం చేయడంతో, పాడైపోయిన వాటిని రిపేర్ చేయించకపోవటంతో చాలాచోట్ల పేరుకే సిసి కెమెరాలు ఉన్నాయి తప్ప అవి మాత్రం పనిచేయటం లేదు.

సిఐ చొరవతో ప్రస్తుతం వర్కింగ్‌లో 70 కెమెరాలు...

జోగిపేట ప్రస్తుత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ బాధ్యతలు చేపట్టాక జరిగిన పలు సంఘటనల దృష్ట్యా పట్టణంలో పెద్దఎత్తున సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని ప్రయత్నించినప్పటికీ ఆయనను పట్టణంలోని వ్యాపారస్తులు, అసోసియేషన్ల నుంచి మొదట అంతగా సహకారం లభించటంలేదు. గత సిఐ తమనుంచి సిసి కెమెరాల ఏర్పాటుకు డబ్బు వసూలు చేశారని, ఆ మొత్తం దేనికి ఖర్చు చేశారో చెప్పాలని స్థానిక వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. దీంతో సిఐ అనిల్‌కుమార్ సర్కిల్ పరిధిలో తన కున్న వనరులను వాడుకొని ప్రస్తుతం ఉన్న కెమెరాలు పనిచేసేలా చర్యలు చేపట్టారు. ఇవేకాకుండా మరికొన్ని కెమెరాలు కూడా అవసరమైన చోట్ల ఏర్పాట్లు చేసేందుకు ఆయన చొరవ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.

ఇంకా ఎలాంటి సమగ్ర సమాచారం లభించలేదు
జోగిపేట సిఐ అనిల్‌కుమార్

గతనెల ఆగస్టులో 12న పోలీస్‌స్టేషన్ ఎదుట ఉన్న స్వీట్‌హౌస్‌వద్ద పార్కింగ్‌చేసిన కారు అద్దాలు ధ్వంసం చేసి అందులోని పదిలక్షల రూపాయలు ఉన్న బ్యాగును ఎత్తుకెళ్లిన విషయంలో అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నామని, అయితే ఇప్పటి వరకు సమగ్రమైన క్లూస్, సమాచారంగానీ లభ్యం కాలేదని సిఐ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఇందు కోసం ఇప్పటికీ విచారణ కొనసాగిస్తూనే ఉన్నామని, ఏ చిన్న క్లూదొరికినా వారిని పట్టుకోవటం ఖాయమని సిఐ అనిల్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

గొల్లపల్లి లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రారంబించిన ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

గొల్లపల్లిలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రారంభం

నర్సాపూర్ అక్టోబరు 3, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పైలెట్ ప్రాజెక్ట్‌గా నర్సాపూర్ మున్సిఫలన పరిధిలోని 8 వ వార్డు, మండల పరిదిలోని గొల్లపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద కేటాయించారని తెలిపారు.ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ను మండల పరిధిలోనిగొల్లపల్లిలో రెండు టీం లు ఒకటి మండల తహాశీల్దార్ టీం, మరొకటి ఎంపిడివో టీం లు గా చేశారని తెలిపారు. కాగా నర్సాపూర్ మున్సిపల్ పరిదిలో మూడు టీం లుగా చేశామన్నారు. నర్సాపూర్ మున్సిపాలటీలోని 8 వ వార్డు కు కౌడిపల్లి తహాశీల్దార్ టీం, శివ్వంపేట ఎంపిడివో టీం, నర్సాపూర్ మున్సిఫల్ మేనేజర్ టీం లుగా విభజించి ఈ మూడు టీం లు వేరువేరుగా నర్సాపూర్‌మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డులో ఈ ప్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ను నిర్వహించడం జరుగుతందని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.

వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి

వెల్దుర్తి, అక్టోబరు 3 ప్రభాతవార్త: మండల కేంద్రమైన మాసాయిపేటలో గురువారం మండల వ్యవసాయ అధికారి రామశివరావు వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు వరిలో యాజమాన్య పద్ధతులను వివరించారు. రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రజిత, మాజీ సర్పంచి మధుసూదన్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తాం

ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

నర్సాపూర్ అక్టోబరు 3, ప్రభాతవార్త: త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నుండి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.గురువారం నర్సాపూర్‌లోని రైతు వేదికలో భూ నిర్వాసిత రైతులతో అవార్డు ఎంక్వయిరీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్‌రోడ్డులో రైతులు విలువైన భూముల కోల్పోతు నష్ట పోతున్నది వాస్తవమేనాన్నరు. ఈమేరకు ప్రభుత్వం నుండి సాధ్యమైనంత వరకు భూనిర్వాసిత రైతులకు సరైన న్యాయం చేసెందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈమేరకు భూనిర్వాసిత రైతులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ఉదయం మహ్మదాబాద్, తిరుమలాపూర్, హధ్యాహ్నం తుజాల్‌పూర్ ,పెద్దచింతకుంట గ్రామాల రైతులతో ఎంక్వైయిరీ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈసమావేశంలో రైతులు అడిగిన సలు సందేహాలకు సమాదానం ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే వారి అభ్యంతరాలు కూడ స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. కాగా నేడు శుక్రవారం ఇదే రైతువేదికలో ఉదయం నర్సాపూర్‌మండల పరిధిలోని మూసాపేట, నాగులపల్లి, గ్రామ రైతులతో మధ్యాహ్నం చిన్నచింతకుంట, రెడ్డిపల్లి గ్రామాల రైతులతో అవార్డు ఎంక్వైయిరీ జరుపడం జరుగుతందని ఆయన తెలిపారు.

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

స్వచ్ఛతా హీ సేవాలో భాగస్వాములు కండి

చిన్నశంకరంపేట, అక్టోబరు 2, ప్రభాతవార్త: స్వచ్ఛతా హీ సేవాలో అందరూ భాగస్వాములు కావాలని కావేరి స్టీలు పరిశ్ర పర్యావరణ మేనేజర్ రంగు పరమేశ్వర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి రామంచంద్రాపురం ఆదేశానుసారం బుధవారం మండల పరిధి ఖాజాపూర్‌లో కావేరి స్టీల్ పరిశ్రమ శివారులోని పటేల్ చెరువు వద్ద ప్లాస్టిక్ వ్యవర్థాలను తొలగించారు. పరిసరాల పరిశుభ్రతపై అందరూ భాద్యతగా ఉండాలని, ప్లాస్టిక్ రహిత పర్యావరణానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమ హెచ్ఆర్ మేనేజర్ మంజు, సంతోష్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ముత్యాల చందుకు మాజీ మంత్రి నివాళి

జహీరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త: మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల లావణ్య భర్త ముత్యాల చందు అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలుసుకున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు గురువారం లావణ్య నివాసానికి చేరుకుని చందు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య, కుటుంబ సభ్యులను హరీష్‌రావు పరామర్శించి ఓదార్చారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని హరీష్‌రావు లావణ్య కుటుంబానికి భరోసాఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బ్రోవంరీస్ కార్పోరేషన్ మాజీ దేవి ప్రసాద్, నామ రవికిరణ్, మచందర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన యువకులు

కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ రఘునందన్‌రావు

వెల్దుర్తి, అక్టోబరు 3 ప్రభాతవార్త: హైదర్‌బాద్‌లోని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కార్యాలయంలో గురువారం మండల పరిధిలోని మానెపల్లి గ్రామానికి చెందిన సుమారు 25 మంది యువకులు మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు చంది నర్సింలు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. యువకులకు పార్టీ కండువా కప్పి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మండల ఇన్‌ఛార్జి బుచ్చేష్ యాదవ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మురళీ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ ముదిరాజ్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు, వాల్దాస్ మల్లేష్‌గౌడ్, రఘువీర్‌రెడ్డి, నాయకులు వెంకటేశం, బాలకిషన్, మానెపల్లి బూత్ అధ్యక్షులు లడ్డూతో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కంది, అక్టోబరు 3, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనంపై విధులు ముగించుకుని ఇంటికి వస్తున్న తరుణంలో కుక్కలు వెంటపడుతున్న తరుణంలో ప్రమాదావశాస్తు బోల్తా పడి ప్రమాదానికి గురైన వ్యక్తి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ గురువారం కానరాని లోకాలకు చేరిపోయిన సంఘటన మండల పరిధిలోని చిమ్నాపూర్‌లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... చిమ్నాపూర్ గ్రామానికి చెందిన ఏర్పుల నీవీన్ (36) ప్రయివేటుగా ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నాడన్నారు. నిత్యం మాదిరిగా బుధవారం తనకు చెందిన ద్విచక్ర వాహనం (టిఎస్ 15ఈఎ0084)పై విధులు ముగించుకుని ఇంటికి వస్తుండగా కేశవరెడ్డి పాఠశాల ముందు కుక్కలు సైకిల్‌మోటారుపైకి దూసుకురావడంతో గాబరాపడ్డ నవీన్ ద్విచక్ర వాహనం బోల్తాకొట్టిందన్నారు. ప్రమాదంలో గాయాలకు గురైన క్షతగాత్రులునవీన్‌ను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కొరకు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఉస్మానియాలో చికిత్స అందుకుంటూ గురువారం కానరాని లోకాలకు నవీన్ చేరిపోయాడన్నారు. మృతుడు ఏర్పుల శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడి పొందాలి

జిల్లాలో 2 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటల సాగుకు ప్రణాళిక ఇప్పటివరకు 1231 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్
జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్

మాట్లాడుతున్న ప్రతాప్ సింగ్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 3 ప్రభాతవార్త:

గురువారం హవేళిఘనపూర్ రైతు వేదికలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, లివ్ ఫామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో జిల్లా ఉద్యాన అధికారి ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ పంట సాగు చేయాలని, దీని వల్ల రెట్టింపు ఆదాయం పొందవచ్చని, ఒక ఎకరా వరి వేసే నీళ్లతో 5 ఎకరాల ఆయిల్ ఫామ్ పంట పండించవచ్చని, పైగా ఆయిల్ ఫామ్ పంట దేశంలో ఏ పంటకు లేని విధంగా చట్టం ద్వారా ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబంధిత కంపెనీ వారు కొనుగోలు చేస్తారని, కోతుల బెడద లేని పంట, రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ పంట సాగు చేపట్టాలని కోరడం జరిగింది. అంతే కాకుండా ఉద్యానశాఖ ద్వారా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై రాయితితో పాటు నాలుగు సంవత్సరాలు తోట నిర్వహణ, అంతర పంటల సాగు కొరకు రాయితీ మొత్తగా 26,450 రూపాయల సొమ్మును రైతుల ఖాతకు జమ చేయబడునని తెలిపారు.డాక్టర్ రంగనాయకులు ఆయిల్ ఫామ్ సాగు కూలంకషంగా వివరిస్తూ ఎకరానికి 57 మొక్కలు, 9 ఇంటూ 9 మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్ధతి ద్వారా నాటుకోవచ్చని, ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిని నాలుగు సంవత్సరాల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వచ్చునని, ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ ఫామ్ గెల ధర రూ.13,500 ఈ లెక్కన సంవత్సరానికి రూ.1,62,000 ఆదాయం వస్తుందన్నారు. ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరానికి రూ.1,20,000 పొందవచ్చని, రైతుల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం జరిగింది. ఈ సంవత్సరం అనగా 2024-25 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళిక వేసుకోవడం జరిగింది. ఇప్పటి వరకు 1231 ఎకరాలకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. అందులో నుండి ఇప్పటి వరకు 223 ఎకరాలు ఆయిల్ ఫామ్ తోటలు పెట్టించడం జరిగింది. మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి, లాభం పొందవలసిందిగా కోరడం జరుగుచున్నది. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు, టెక్నికల్ వినయ్, మెదక్ డివి జన్ వ్యవసాయ ఉపసంచాలకులు విజయ నిర్మల, రాష్ట్ర ఆయిల్ ఫామ్ టెక్నికల్ సలహదారులు డాక్టర్ రంగనాయకులు, ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి బాల్‌రెడ్డి, నర్సాపూర్ ఉద్యాన అధికారి సంతోష్, మెదక్ ఉద్యాన అధికారి రచన, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ ఫామ్ విస్తరణ అధికారులు, డ్రిప్ ఇరిగేసన్ కంపెనీ వారు, హవేళిఘనపూర్ మండల రైతులు హాజరయ్యారు.

ఇసోజిపేటలో డిజిటల్ కార్డు సర్వే నిర్వహిస్తున్న ఆర్‌డిఓ పాండు

డిజిటల్ కార్డు సర్వేకు శ్రీకారం..పాల్గొన్న ఆర్‌డిఓ

పుల్కల్, అక్టోబరు 3, ప్రభాతవార్త: డిజిటల్ ఫ్యామిటీ కార్డుల జారీకి మండలంలోని ఇసోజిపేట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో అధికారులు ఎంపిక చేశారు. గ్రామంలో గురువారం ఆర్‌డిఓ పాండు అధికారులతో కలసి సర్వేకు శ్రీకారంచుట్టారు. ఆర్థికహోదాతో సంబంధం లేకుండా నిర్వహిస్తున్న సర్వే చేపేట్టేందుకు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులం దరినీ డిజిటలైజ్ చేశారు. మండల అధికారుల లెక్కల ప్రకారం ఇసోజిపేట గ్రామంలో 271 ఇళ్లుఉన్నాయి. ప్రభుత్వం అందచేసిన డాటా ప్రకారం 256 కుటుంబాలున్నట్లుగా నిర్ధారించారు. కుటుంబ సభ్యుల డిజిటలైజ్ చేసే సమయంలో కొత్తవారిని నమోదు చేయడం, అవసరం లేని వారిని తొలగించడం లాంటి ప్రక్రియను చేపడుతున్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఇసోజిపేట గ్రామంలో రెండు రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతో వారు రావడానికి సమయం పట్టనున్న దృష్ట్యా. ఈ నెల 7వ తారీఖు వరకు సర్వేను పొడిగించామని ఎంపిడిఓ ఆనందమేరీ తెలిపారు. తల్లిదండ్రులు వేరు వేరుగా ఉంటామంటే ఆ కుటుంబ సభ్యులను డిజిటలైజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు కృష్ణ, ఎంపిఓ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీటీ ఫలితాల్లో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు

జూల లింగంను సన్మానిస్తున్న కళాశాల బృందం

జోగిపేట, అక్టోబరు 3, ప్రభాతవార్త : ఇటీవల ప్రకటించిన డిఎస్సీ ఫలితాల్లో మెదక్ జిల్లా ఎస్‌జిటి విభాగంలో జిల్లాస్థాయి మొదటి ర్యాంకును జోగిపేట స్వామి వివేకానంద జూనియర్ కళాశాలకు చెందిన జూల లింగం సాధించారు. జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకును సాధించిన జూల లింగంను కళాళ కరస్పాండెంట్ ఆర్.ప్రభాకర్‌గౌడ్, ప్రిన్సిపల్ రాజురెడ్డి, కరస్పాండెంట్ నాగిరెడ్డి, డైరెక్టర్ మహేష్‌లు ఘణంగా సన్మానించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 3, ప్రభాతవార్త: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో నాయక